సినీ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర..
అసెంబ్లీలో ఓవైసితో ప్రశ్న అడిగించి మరీ..





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు : అల్లు అరవింద్





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 359 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- సోమవారం 23 డిసెంబర్ 2024




సినీ ప్రముఖుల ఇళ్లపై దాడిని

## ఖండిస్తున్నా: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిజిపి, సిపికి సిఎం ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించమని హెచ్చిరంచారు. సంధ్య థియేటర్ ఘటనలో సంబంధంలేని పోలీస్ సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. జూబ్లీహిల్స్ లోని సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటిపై ఒయు జెఎసి దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## నితీశ్, మోడీ సారథ్యంలో బీహార్‌లో ఎన్‌డిఎ పోటీ

● ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి విస్పష్ట ప్రకటన



**న్యూఢిల్లీ :డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఎ వచ్చే ఏడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బిజెపి నేత సామ్రాట్ చౌదరి ఆదివారం విస్పష్టంగా ప్రకటించారు. ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ చౌదరి 'గందరగోళం ఏమీ లేదు' అని చెప్పారు. ఎన్నికల్లో నితీశ్‌ను తమ నేతగా ప్రచారం చేయడంపై ఎన్‌డిఎ పునరాలోచించవచ్చునంటూ సాగుతున్న ఊహాగానాలపై వ్యాఖ్యానించవలసిందని మీడియా అడిగినప్పుడు ఆయన ఆ స్పష్టీకరణ ఇచ్చారు. ఇటీవల ఒక వార్తా చానెల్‌తో ఇంటర్వ్యూలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు చౌదరి ఆ విధంగా స్పందించారు.మహారాష్ట్రలో ఇటీవల విజయవంతంగా వ్యవహరించిన రీతిలోనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే బీహార్‌లో ఎన్నికలకు ఎన్‌డిఎ వెళుతుందా అని అమిత్ షాను అడిగారు. బిజెపి మాజీ అధ్యక్షుడు, పార్టీ ప్రధాన వ్యూహకర్తగా ఇప్పటికీ పరిగణిస్తున్న అమిత్ షా కొద్ది విరామం అనంతరం సమాధానం ఇస్తూ, 'మేము కలసి కూర్చొని నిర్ణయిస్తాం. మేము నిర్ణయం తీసుకున్నప్పుడు మీకు తెలియజేస్తాం' అని చెప్పారు. 2025 ఎన్నికల్లో నితీశ్‌ను సిఎం అభ్యర్థిగా ప్రకటించరాదని బిజెపి పట్టుబట్టవచ్చుననే ఊహాగానాలకు ఆ సమాధానం తావు ఇచ్చింది. చౌదరి ఆ ఊహాగానాలను తోసిరాజంటూ, 'ఎన్‌డిఎ బీహార్‌లో నితీశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో పని చేస్తోంది. ఆ ఇద్దరు నేతల నాయకత్వంలో మేము ఎన్నికల్లో పోటీని కొనసాగిస్తాం' అని తెలియజేశారు. '2020లో మేము (నితీశ్‌ను ఎన్‌డిఎ సిఎం అభ్యర్థిగా ప్రకటించిన తరువాత పోటీ చేశాం. ఇప్పటి వరకు మేము ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్‌నే పరిగణిస్తు న్నాం. భవిష్యత్తులో కూడా మేము నితీశ్ కుమార్, నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నికల్లో పోటీ చేస్తాం' అని బీహార్ ఉప ముఖ్యమంత్రి చౌదరి స్పష్టం చేశారు. 243 మంది సభ్యులు ఉన్న బీహార్ శాసనసభకు 2025 ద్వితీయార్ధంలో ఎన్నికలు జరగవలసి ఉంది.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట.. బౌన్సర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీపీ సీవీ ఆనంద్




## రాహుల్‌కు బరైలీ కోర్టు సమన్లు

● ఆర్థిక సర్వేపై వ్యాఖ్యల పర్యవసానం



**బరైలీ (యుపి),డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆర్థిక సర్వేకు సంబంధించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జనవరి 7న తమ ముందు హాజరు కావాలంటూ బరైలీలో ఒక న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేసింది. జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సుధీర్ కుమార్ శనివారం రాహుల్‌కు నోటీస్ జారీ చేశారు. అఖిల భారత హిందు మహాసంఘ్ మండల అధ్యక్షుడు పంకజ్ పాఠక్ దాఖలు చేసిన పిటిషన్‌పై సమన్లు జారీ చేయడమైంది. రాహుల్‌పై ఒక కేసు నమోదు చేయాలనే అభ్యర్థనతో పాఠక్ తొలుత ఆగస్టులో ఎంఎల్ఎఎంపి కోర్టు, సిజెఎం కోర్టును ఆశ్రయించారు. అయితే. కోర్టు ఆగస్టు 27న ఆ అభ్యర్థనను తిరస్కరించింది.దీనితో పాఠక్ సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను పురస్కరించుకునే రాహుల్‌కు సమన్లు జారీ అయ్యాయి. 'బలహీన వర్గాల శాతం అధికంగా ఉన్నప్పటికీ వారి ఆస్తుల శాతం బాగా తక్కువగా ఉన్నది. ఈ పరిస్థితే కొనసాగినట్లయితే అధిక జనాభా ఉన్నవారు మరిన్ని ఆస్తులు కోరగలరు' అని రాహుల్ లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆరోపించినట్లు పాఠక్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాది వీరేంద్ర పాల్ గుప్తా పిటిషన్‌లో వాదించారు. రాహుల్ ఆ వ్యాఖ్యలతో బలహీన వర్గాలను రెచ్చగొట్టే యత్నం చేశారని, ఆ వ్యాఖ్యల లక్ష్యం 'రాజకీయ లబ్ధి కోసం వర్గ విద్వేషం సృష్టి' అని గుప్తా ఆరోపించారు.




## రేషన్‌కార్డుల జారీకి రెడీ

- పెండింగ్ దరఖాస్తులకు త్వరలో మోక్షం
- రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు
- సంక్రాంతి తర్వాత కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు
- ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు..మార్గదర్శకాలు
- ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు జారీ
- సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



## అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెబితే నిజమవుతాయా?: కేటీఆర్

**పెద్దపల్లి, డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబితే నిజమవుతాయా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ కాలేదని రైతన్నలు ఇంకా రోడ్డెక్కుతున్నారని చెప్పారు. వందశాతం రుణమాఫీ అయిందని నిరూపిస్తే రాజీనామాకు సిద్దమని శాసనసభ సాక్షిగా సవాల్ విసిరితే స్వీకరించకుండా ప్రభుత్వం తోక ముడిచిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతన్నలకు సర్కార్ ఏం సమాధానం చెబుతుందని నిలదీశారు.రుణమాఫీ జరిగితే రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయాల్సిన కర్మ రైతన్నలకు ఎందుకన్నారు. పోరాటాల గడ్డ ఇంద్రవెల్లి, అడవుల తల్లి ఆదిలాబాద్‌కు రా పోదామని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ధనోరా రోడ్డు మీద కూసున్న రైతుల ముందే మీ మాయల మాఫీ లెక్కలు తేల్చుదామన్నారు. రుణమాఫీ మాయ, రైతుభరోసా రూ.7500, తులం బంగారం, మహిళలకు రూ.2500 , ఆసరా పింఛన్లు రూ.4 వేలు , దివ్యాంగుల ఫించన్లు రూ.6 వేలు అంతా మాయ అంటూ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు.

## మేము అల్లుఅర్జున్‌కు వ్యతిరేకం కాదు: డిజిపి

**హైదరాబాద్:డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):**మేము హీరో అల్లుఅర్జున్‌కు వ్యతిరేకం కాదని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. ఈ ఘటనలో చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ఆదివారం కరీంనగర్ లోని భరోసా సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న డీజీపీ జితేందర్.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై స్పందించారు. థియేటర్ లో తొక్కిసలాట జరగడం దురదృష్టకరమని అన్నారు. ఆయన సినీ హీరో కావొచ్చు.. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు."సినిమా హీరోలైనా.. బయట పౌరులే.. ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవు.. మాకు ప్రజల భద్రతే ముఖ్యం అని చెప్పారు. పోలీసులు వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని.. ప్రజల భద్రత కంటే.. మూవీ ప్రమోషన్స్ ముఖ్యం కాదు" పేర్కొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక సింగరేణి : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్:డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాల్లోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.

# రేషన్‌కార్డుల జారీకి రెడీ

**• పెండింగ్ దరఖాస్తులకు త్వరలో మోక్షం • రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు • సంక్రాంతి తర్వాత కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు • ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు..మార్గదర్శకాలు • ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు జారీ • సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్:డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రేషన్‌కార్డుల దరఖాస్తులకు త్వరలో మోక్షం లభించనుంది. సంక్రాంతి తర్వాత కొత్త కార్డులను జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అత్యాధునిక సాంకేతికతో కూడిన ఎలక్టానిక్ చిప్‌తో కూడిన రేషన్ కార్డులను అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు, మార్గదర్శకాలు ప్రకటించాలని భావిస్తోంది. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు లింక్ ఉండటంతో కార్డుల మంజూరులో ప్రభుత్వం ఫిర్యాదులకు అవకాశం లేకుండా వ్యవహరించాలని సిద్ధమైంది.తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరు పై కసరత్తు వేగవంతం చేసింది. అత్యాధునిక సాంకేతికతో కూడిన రేషన్ కార్డులను అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హాయంలో రెండున్నరేళ్ల క్రితం అప్పుడు దరఖాస్తులను ఆహ్వానించి లబ్దిదారులకు నాటి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసింది. ఆ తరువాత తిరిగి అర్హత ఉన్న వారు కొత్త కార్డుల కోసం నిరీక్షిస్తున్నా ఇప్పటి వరకు మంజూరు కాలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరుకు నిర్ణయించింది. ఈ మేరకు అర్హుల ఖరారు పైన కీలక నిర్ణయం తీసుకుంది.గ్రేటర్ పరిధిలో రేషన్ కార్డుల దరఖాస్తులు కొన్ని నెలలుగా పెండింగులో ఉన్నాయి. క్షేత్రస్థాయి పరిశీలన తరువాత వారిలో ఎంత మందికి కార్డులు దక్కుతాయన్నది స్పష్టత వస్తుందని అంటున్నారు. సుమారు రెండున్నరేళ్ల కిందట రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించి అర్హులకు కార్డులను జారీ చేసింది. ఆ తర్వాత నుంచి కార్డులు జారీ చేసిన దాఖలాలు లేవు. గతంలో కార్డుల జారీ ప్రక్రియ తరచుగా జరిగేది. రాష్ట్ర ప్రభుత్వం కార్డుల జారీ ప్రక్రియను ఏకీకృతం చేసింది. దీంతో ఎప్పటికప్పుడు కాకుండా ప్రభుత్వం నిర్ణయం మేరకు కార్డులు జారీ చేస్తోంది.**అధికశాతం హైదరాబాద్‌లోనే :** రేషన్ కార్డుల కోసం సుమారు 4.5 లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నట్లు అధికారుల అంచనాలు వేస్తున్నారు. అధిక శాతం హైదరాబాద్ జిల్లా పరిధిలోనే ఉన్నట్లు చెబుతున్నారు. కొత్తగా జారీ చేసే కార్డులో ఎలక్ట్రానిక్ చిప్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ చిప్‌లో కార్డుదారుడి కుటుంబ సభ్యుల సంఖ్య, చిరునామా తదితర సమాచారం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో ప్రస్తుతం సుమారు 17.21 లక్షల కార్డులు ఉన్నాయి. పెండింగులో ఉన్న దరఖాస్తుల్లో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు అర్హులు ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.**ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల పైన ప్రభుత్వం తమ నిర్ణయం వెల్లడించింది. సంక్రాంతి తరువాత కొత్త కార్డులు మంజూరు చేస్తామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో అర్హతల ఖరారు పైన తుది కసరత్తు జరుగుతోంది. రేషన్ కార్డుల్లో వినూత్నంగా ఎలక్ట్రానిక్ చిప్స్ తో అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులను మంజూరు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం కార్డుల జారీ ప్రక్రియను ఏకీకృతం చేసింది. దీంతో ఎప్పటికప్పుడు కాకుండా ప్రభుత్వం నిర్ణయం మేరకు కార్డులు జారీ చేస్తోంది. రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక, ప్రభుత్వం ఇప్పటికే చేసిన ప్రకటనకు అనుగుణంగా కొత్తగా జారీ చేసే రేషన్ కార్డుల్లో ఎలక్ట్రానిక్ చిప్‌ను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఆ చిప్‌లో కార్డుదారుడి కుటుంబ సభ్యుల సంఖ్య తో పాటుగా చిరునామా తదితర సమాచారం ఉండనుంది. అధికంగా గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో ప్రస్తుతం సుమారు 17.21 లక్షల కార్డులు ఉన్నట్లు అధికారుల సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో 6,36,617, రంగారెడ్డిలో 55,97,78, మేడ్చల్–మల్కాజ్‌గిరిలో 52,33,39లో కార్డులు ఉన్నాయి. **నిలిచిపోయిన రేషన్‌కార్డుల జారీ :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 వరకు రేషన్ కార్డులను జారీ చేసింది. 2018 డిసెంబర్‌లో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మళ్లీ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. కార్డుల కోసం అనేకమంది దరఖాస్తు చేసుకోగా వాటిని 2022లో పరిశీలించి అందులో అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేశారు. ఆ తరువాత వెబ్‌సైట్‌ను మూసివేసిన ప్రభుత్వం మళ్లీ రేషన్‌కార్డులు ఇవ్వలేదు. గత ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.2023 డిసెంబరు 9వ తేదీ నుంచి ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, చేయూత పథకంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పథకాలు అమలు చేసేందుకు ప్రజాపాలన గ్రామ, వార్డు సభల్లో ఐదు గ్యారంటీ పథకాలు వర్తింపచేసేందుకు స్వీకరించిన దరఖాస్తులతోపాటు కొత్త రేషన్ కార్డుల కోసం అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. వీటితోపాటు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా రేషన్ కార్డుల జారీకి మోక్షం కలగలేదు.**బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా :** బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం నిఘా పెంచనుంది. ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ప్రభుత్వం అందిస్తోంది అయితే చాలా మంది వీటిని తినకుండా బయట మార్కెట్లో విక్రయిస్తున్నారు. కొంతమంది ఈ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి అధిక ధరకు ఇతరులకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వం పేదల కోసం అందించే బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈనేపథ్యంలో పేదలందరూ తినేందుకు వీలుగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తే ఈ పరిస్థితి ఉండదని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల సమయంలోనే తాము అధికారంలోకి వస్తే సన్నబియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు హామీ అమలు చేసేందుకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది.**సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి** సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు అందచేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. కొత్తగా దాదాపు 36 లక్షల మందికి రేషన్‌కార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. కార్డుల జారీకి కేబినెట్ సబ్ కమిటీ సూచనలను పరిగణలోకి తీసు కుంటున్నామని చెప్పారు.రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రస్తుతం లబ్దిదారులకు అందిస్తున్న ఆరు కిలోల బియ్యంతోపాటు సన్నబియ్యం కూడా అందించాలని నిర్ణయించినట్లు వివరించారు. రాష్ట్రంలో లక్షలాది మంది కొత్త రేషన్ కార్డుల కోసం చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, పజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించి త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 36 లక్షల కార్డులు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని, అర్హత ఉన్నవారిని గుర్తించి వారికి మాత్రమే కార్డులు మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సినీ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర.. అసెంబ్లీలో ఓవైసితో ప్రశ్న అడిగించి మరీ..



**హైదరాబాద్:డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):**అల్లు అర్జున్ పై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. సినిమా ఇండస్ట్రీపై పగబట్టినట్లు సిఎం రేవంత్ వ్యవహారం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాన్ ప్రకారమే.. అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ తో ప్రశ్న అడిగించి.. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారని విమర్శించారు."థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో మహిళ మృతి చెందడం బాధాకరం. దాన్ని అందరూ ఖండించారు. బాధిత కుటుంబానికి అందరూ బాసటగా నిలిచారు. గాయపడిన బాలుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. నేరుగా సంబంధం లేకపోయినా అల్లుఅర్జున్ అరెస్టు చేసి.. హైకోర్టు బెయిల్ ఇచ్చినా విడుదల చేయకుండా కక్ష్య పూరితంగా ఒకరోజు జైలులో ఉంచారు. సద్దమనిగిన వివాదాన్ని.. అసెంబ్లీలో అక్బరుద్దీన్ తో ప్రశ్న అడిగించి.. మళ్లీ సమస్య సృష్టించారు" అని ఫైరయ్యారు. "రాష్ట్రంలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతే.. వారి కుటుంబాలను సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు పరామర్శించలేదు. వారి మరణాలకు కారణం మీరు కాదా?.. మీకో న్యాయం.. ఇతరులకో న్యాయమా?" అని ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు.

## శ్రీతేజను చిరంజీవి ఎందుకు పరామర్శించట్లేదు.. సినిమా వాళ్లకు మానవత్వం లేదా:వెంకట్ రెడ్డి



**హైదరాబాద్:డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన వివాదం మళ్లీ ముదురుతోంది. ఈ ఘటనపై అసెంబ్లీలో సిఎం రేవంత్ మాట్లాడుతూ.. అల్లుఅర్జున్, సినీ ప్రముఖులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో అల్లుఅర్జున్ ప్రెస్ మీట్ పెట్టి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని క్లారిటి ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో ముగిసిందనుకున్న వివాదం మళ్ళీ రాజుకుంది.అయితే, అల్లు అర్జున్ వ్యాఖ్యలు సిఎం రేవంత్ రెడ్డిని అగౌరపర్చే విధంగా ఉన్నాయని.. తన మాటలను వెనక్కి తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సినీ ఇండస్ట్రీ వాళ్లు.. గాయపడిన బాలుడిని ఎందుకు పరామర్శించడంలేదని మండిపడ్డారు. హాస్పిటల్లో ఉన్న శ్రీతేజను చిరంజీవి ఎందుకు పరామర్శించట్లేదని.. సినిమా వాళ్ళు మొత్తం ఇలాగే మానవత్వం లేకుండా ఉంటారా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు.

## ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు : అల్లు అరవింద్

**హైదరాబాద్:డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):**సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓయూ జేఏసీకి చెందిన పలువురు నాయకులు విధ్వంసం సృష్టించారు. ఇంటి ప్రహరీ గోడ దూకి.. ఇంటి లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రేవతి మృతికి కారణం అల్లు అర్జున్ అంటూ నినదించారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ మా ఇంటి ముందు జరిగిన ఘటన అందరూ చూశారన్నారు. తాము సంయమనం పాటించాల్సిన సమయమని.. అందుకే అదే పాటిస్తున్నామన్నారు. ఇంటికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారని.. దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎవరైనా గొడవ చేయడానికి వస్తే పోలీసులు తీసుకెళ్లడానికి సిద్ధంగానే ఉన్నారని తెలిపారు. ఎవరూ ఇలాంటి దుశ్చర్యలను ప్రేరేపించకూడదని.. ఇలాంటి ఘటన ఎవరికీ జరుగకూడదన్నారు. తొందరపడి ఎలాంటి చర్యలకు దిగొద్దని.. దయచేసి అర్థం చేసుకోవాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోంది : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్:డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని.. ఈ చర్యను యావత్ తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని.. ఆ తల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆన్‌లైన్ సమావేశంలో వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను మరవలేమన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అలాంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నలు, మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు.ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిపై ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ బతుకమ్మకు పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి ఎమ్మెల్సీ కవిత ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు.ప్రపంచవ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, వివిధ దేశాల బీఆర్ఎస్, జాగృతి నాయకులు జ్యోతి ముద్దం, నవీన్ రెడ్డి, నాగెందర్ రెడ్డి, సుమన్ బల్మూరి, నాగరాజు గుర్రాల, కల్యాణ్ కాసుగంటి, నందిని, అనిల్ శ్రీకర్, శేఖర్, కిశోర్, ప్రభాకర్, సంపత్, రవి దన్నపునేని, హరి ప్రసాద్, శ్వేత, ఆదర్శ, సుకృతి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## సంధ్య థియేటర్ తొక్కిసలాట.. బౌన్సర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్:డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఘటన సమయంలో అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు ఎస్‌హెచ్‌వో కూడా తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు.అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తిరస్కరించామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్ వాళ్లు అల్లు అర్జున్‌కు విషయం చెప్పారో.. లేదో తమకు తెలియదని అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై మాట్లాడిన అనంతరం బౌన్సర్ల సప్లై ఏజెన్సీలకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే.. ఊరుకునేది లేదని అన్నారు. బౌన్సర్ల ప్రవర్తనకు సప్లై ఏజెన్సీలదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల ఇబ్బంది గురించి ఆలోచించే బాధ్యత వీఐపీలదే అని పేర్కొన్నారు.అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్ వద్దకు వెళ్లి తొక్కిసలాట విషయం చెప్పామని ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు. ఒక బాలుడు పరిస్థితి విషమంగా ఉందని.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించామని పేర్కొన్నారు. మేనేజర్ మమ్మల్ని అల్లు అర్జున్ వద్దకు వెళ్లనీయలేదని చెప్పారు. అతి కష్టం మీద వారిని నెట్టుకుంటూ వెళ్లి అల్లు అర్జున్‌కు విషయం చెప్పామని అన్నారు. కానీ సినిమా చూసిన తర్వాతే అక్కడి నుంచి వెళ్తామని చెప్పారని అన్నారు. 10 నిమిషాలు చూసిన తర్వాత డీసీపీ ఆదేశాల మేరకు అల్లు అర్జున్‌ను బయటకు తీసుకొచ్చామని వివరించారు.

# బడుగు, బలహీన వర్గాల ఆత్మ బంధువు వెంకటస్వామి

- **వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్**



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గుడిసెల వెంకటస్వామిగా ఖ్యాతి నొందిన మహనీయుడు గడ్డం వెంకటస్వామి అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం కేంద్ర మాజీ మంత్రి పేదల పెన్నిధి రాజకీయ దురంధరుడు దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు గుడిసెల వెంకటస్వామిగా పేరు గాంచిన స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక) 10వ వర్ధింతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద వెంకటస్వామి విగ్రహానికి వారి కుమారుడు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ..కాక వెంకటస్వామి ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత. ఆయన చేసిన సేవలు, ప్రజల కోసం అందించిన త్యాగాలు, నాయకత్వం ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి. పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుడిసెల వెంకటస్వామి పేరుగాంచి అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమంగా వారి అభ్యున్నతి కోసం అనునిత్యం ప్రజాసేవలో ఉంటూ తనదైన శైలిలో పేద ప్రజలను కాపాడుకుంటూ ముందుకు వెళ్లిన గొప్ప మహనీయుడు అని, కాక వెంకటస్వామి ఆ మహనీయుని 10వ వర్ధంతి సందర్భంగా, వారి సేవలను స్మరించి, వారి ఆదర్శాలను నూతన తరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అని, సర్వజన హితం కోసం వారు చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం...వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారిని స్మరించుకుంటూ వారి సేవలను కొనసాగించడం నిజమైన ఘన నివాళిగా మారుతుందన్నారు. కాకా జీవితం మీ ఆశయాలు ఎల్లప్పుడూ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# సైనిక్ స్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**ఖానాపూరం, డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** సైనిక్ స్కూల్ అశోక్ నగర్ నందు 2005 -07 ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగిందని సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అత్యున్నత స్థానాల్లో ఉండి, సమాజంలో గౌరవంగా బతకడం సంతోషాన్ని కలిగిస్తున్నది అని తెలిపారు.ఈ సమావేశంలో అప్పటి పూర్వ విద్యార్థులు ఏసీబీ సీఐ సమ్మయ్య, రేలారే రేలా ఫేమ్ కిరణ్, పూర్వ ఓటాయి గ్రామ సర్పంచ్ మరియు ప్రస్తుత ఉపాధ్యాయుడు రమేష్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ మరియు కానిస్టేబుల్ గా, ఉపాధ్యాయులుగా మరియు ఇతర రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎక్కడో తండాల్లో నివసించే మా జీవన విధానాన్ని సమాజంలో గౌరవ ప్రతిష్టలతో బ్రతికేలా ఈ అశోక్ నగర్ పాఠశాల మరియు అప్పటి ఉపాధ్యాయుల కృషి ఫలితమే అని కొనియాడారు. గురువుల మాట వినాలని ప్రపంచ నలుమూలలకు తమ విద్యార్థులు వెళ్లాలని ఆకాంక్షించే మరియు తద్వారా ఆనందాన్ని పొందే వృత్తి ఏదైనా ఉందంటే అది కేవలం ఉపాధ్యాయులదేనని కావున వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.తాత్కాలిక ఆనందాలకు ఆకర్షితులై జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు.ఉపాధ్యాయులను సన్మానించారు. సుమారుగా 40 మంది పూర్వ విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# హనుమకొండలో బటర్ఫ్లై బ్యూటీ హబ్ ఉమెన్స్ లగ్జరీ సెలూన్ ప్రారంభం..

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండలో భవాని, NGOS కాలనీ రోడ్డులో ఆదివారం స్వప్న-శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన BUTTER-FLY BEAUTY HUB ఉమెన్స్ లగ్జరీ సెలూన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సైన్ స్కూల్ చైర్మన్ రమ, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బంక సరళ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. హైదరాబాద్ స్థాయిలో ఏర్పాటు చేసిన బటర్ఫ్లై బ్యూటీ హబ్ ఉమెన్స్ లగ్జరీ సెలూన్ శుభకార్యాలకు, వివాహ మహోత్సవాలకు ఈ బ్యూటిషన్ హబ్ మహిళా మణులకు ఎంతో ఉపయోగపడుతుందని వారన్నారు. అదేవిధంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రారంభ శుభ సందర్భంగా COMBO-6 లో 30% డిస్కౌంట్ తో ఆఫర్ అందిస్తున్నామని, నగర ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, బటర్ఫ్లై హబ్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి

- **డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఏ.పి.జె అబ్దుల్ కలాంకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే**
- **వచ్చే విద్యా సంవత్సరానికి 12 కంప్యూటర్లు అందజేస్తాను**
- **కూనూరు హై స్కూల్ కు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు**
- **స్టేషన్ ఘన్ పూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతంగా స్థిరపడిన ప్రతి పూర్వ విద్యార్థి స్పందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. జఫర్ గడ్ మండలం కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల స్వర్ణోత్సవ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో పూర్వ విద్యార్థులు తమవంతు ఆర్థిక సహాయం అందించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల 1974లో ఏర్పాటు అయిందన్నారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పటి నుంచి నేటి వరకు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈ స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బాల్య స్మృతులు ఎంతో గొప్పవని అవి మరువలేనివి అని అన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు, విద్య బోధనకు ఉపయోగపడే ఉపకరణాలు , విద్యార్థులకు ఉపయోగపడే ఇతర కార్యక్రమాలను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా కూనూరు పాఠశాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి 12 కంప్యూటర్లను అందజేస్తానని తెలిపారు. విద్యార్థులకు టెక్నాలజీని పరిచయం చేయడంతో పాటు వారిని అందులో నిష్ణాతులు చేస్తే పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుంటారని పేర్కొన్నారు. త్వరలో పాఠశాలకు కాంపౌండ్ వాల్ తో పాటు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ అదనపు గదుల నిర్మాణం కొరకు మంజూరు ఇస్తానన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలకు మిని బస్సును ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకుంటూ వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. కూనూరు గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన తర్వాత కూనూరుకు బ్రిడ్జిలు ఏర్పాటు చేశానని, సబ్ స్టేషన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ లతోపాటు సిసి రోడ్లను అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు నాగమల్ల అశోక్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# జాగృతి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నర్సంపేట, డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం 1994-2004 వరకు చదువుకున్న స్నేహితులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు ..ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు రమేష్ బిక్షపతి సంతోష్ వీరస్వామి నరసయ్య సంగీత విజయ మంజుల పూర్వ విద్యార్థులు గాదగోని రాజు ఈగ అచ్చుథ్ శంఖేషి రంజిత్ రాకం కార్తీక్ సందీప్ అశోక్ భద్రు స్వప్న శ్రీవాని మమత నీరటి శివకుమార్ అల్లి సతీష్ సిద్ధ చిరంజీవి మరాటి రాజు చిరంజీవి ఆకారపు రాజు శివరాణి సరిత తదితరులు పాల్గొన్నారు.

# దొంగ మల్లన్న స్వామిని దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని సమర్పించిన మాజీ మంత్రి కొప్పుల



**వెల్గటూర్,డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలోనిదొంగ మల్లన్న స్వామి వారిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలస నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) తులాభారం చేసి అనంతరం మల్లన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. తులాభారం చేసిన బంగారాన్ని అందరికీ ప్రసాదంగా పంచి పెట్టారు. ఈకార్యక్రమములొదపార్టీ అధ్యక్షులు గోస్కుల జలందర్, వైఎస్ ఎం.పి.పి ఆవుల సత్యం, మాజీ ఎం.పీ.టీ.సీ గోస్కుల రాజన్న, మాజీ సర్పంచ్ సిద్దంకి నర్సయ్య, మల్లారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపల్లి అనుమాండ్లు, పి.ఎసి.ఎస్ చైర్మన్ వెంకట మాధవరావు, బి.అర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి విజయ్, బి.ఆర్ ఎస్.వి. మండల శాఖ అధ్యక్షుడు అవారి చందు, మాజీ ఎం.పీ.టీ.సీ భీమా సత్తన్న, బాలబత్తుల కిషన్, మల్లారెడ్డి, రమేష్, రవిధర్, సల్లూరి శోభన్ గౌడ్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్లన్నకు నిలువెత్తు బంగారము ఇచ్చిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్,డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలోని దొంగ మల్లన్న జాతర సందర్భంగా స్వామివారికి నిలువెత్తు బంగారాన్ని( బెల్లాన్ని ) పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తో కలిసి దేవాలయ తులాభారం లో మొక్కులను ఆదివారం చెల్లించుకున్నారు. అంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందించి ఆశీర్వదించారు. ఆలయ అధికారులు సిబ్బందితో నాయకులతో కలిసి అందరికీ బంగారాన్ని పంచిపెట్టారు.



జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలోని ఎస్.ఆర్.గార్డెన్‌లో లాస్య ,అనంత చారి వివాహా మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ఆశీర్వదించారు.- వెల్గటూర్,డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):

## సమగ్ర శిక్ష ఉద్యోగుల బైక్ ర్యాలీ



**జగిత్యాల, డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట గత 13 రోజుల నుండి సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూఆదివారం రోజున బైక్ ర్యాలీ నిర్వహించారు.సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన పెద్ది



**నర్సంపేట, డిసెంబర్ 22,(పీసీడబ్ల్యూ న్యూస్):** చెన్నారావుపేట మండలంలోని పలు వివాహాది శుభాకాంక్షలు హాజరై నూతన వధూవరును ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చెన్నారావుపేట మండలం పాపయ్యపేట ధర్మ తండా గ్రామానికి చెందిన బోడ ఉదయ్ సింగ్ పావని వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించడం జరిగింది. చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన కుసా మధు%డ% సృజన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎంపీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు, యూత్ మండల కన్వీనర్ పిఏసిఎస్ ఛైర్మెన్, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీటీసీ లు, సర్పంచ్ లు పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## బిజెపిలో చేరిన యువకులు

**నర్సంపేట, డిసెంబర్ 22,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చ నాయకురాలు సుత్రపు సరిత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీ లోకి 18వ వార్డు కు చెందిన మండల రాజేష్ మరియు కొయ్యేడి మోహన్ బాబు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా రెడ్డి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. అని వారు తెలిపారు.



# అన్నపూర్ణ టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**వెల్గటూర్,డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):**జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కేంద్రంలో అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ ను ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మేడారం సహకార సంఘం అధ్యక్షులు బలరాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ వెల్గటూర్, ఎండపల్లి మండల శాఖ అధ్యక్షులు చల్లూరి రామచంద్ర గౌడ్, సింహాచలం జగన్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, పత్తిపాక వెంకటేష్, కూనమల్ల లింగయ్య, మూగల సత్యం, జగదీష్, రంగు తిరుపతి గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నిరసన



**జగిత్యాల, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో దళిత సంఘాలఆధ్వర్యంలో కేంద్రమంత్రి అమిత్ షా వాక్యాలని నిరసిస్తూ క్షమాపణ చెప్పాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని తాసిల్ చేరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కేంద్రమంత్రి అమీషా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించే విధంగా వ్యాఖ్యలను నిరసిస్తూ వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూనిరసన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, సీనియర్ నాయకులు బొల్లి శేఖర్, బొల్లంపల్లి సంపత్ కుమార్, దుమాల గంగాధర్, Tmrps జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్, అడ్వకేట్ మహేష్,అర్బన్ మండల అధ్యక్షులు బిరుదుల గంగారాం, దుబ్బ లింగయ్య,దుమలా కిషోర్, శేషిధర్, ఖలీం,సంగెపు ముత్యం,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు అగ్ని ప్రమాదం






**జగిత్యాల,డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా మండలం పొలాస గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గంగారం అనే వ్యక్తి ఇంటికి అంటుకున్న మంటలు అగ్నికి ఆహుతి అయిన ఇల్లు ఎవరు ఇంట్లో లేని సమయంలో అంటుకున్న మంటలు., లక్షల్లో జరిగిన ఆస్తి నష్టంమల్లన్నపేట లో మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లిన కుటుంబ సభ్యులు వివరాలు తెలియాల్సి ఉంది.



# కేజీబీవీ విద్యార్థులకు విద్యను అందించాలి

**● పిడిఎస్‌యు వీణవంక మండల అధ్యక్షులు అంగిడి దేవేందర్**




**వీణవంక, డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** వీణవంక మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా పి డి ఎస్ యు వీణవంక మండల అధ్యక్షులు అంగిడి దేవేందర్ మాట్లాడుతూ గత పది రోజుల నుంచి తమ సమస్యను పరిష్కరించి తమను రెగ్యులరేషన్ చేయాలని చెప్పి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గత పది రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి ఉన్నది.ఈ పది రోజులలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించిన పరిస్థితి లేదనేది స్పష్టంగ అర్థమవుతుంది ఇప్పటికే టెన్త్ క్లాస్ ఎగ్జామ్ షెడ్యూల్ కూడా వచ్చి ఉన్నది. విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది. తక్షణమే సర్వశిక్షన్ అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పిడిఎస్యు నాయకులు రెడ్డి రాజుల బంటి , హర్షవర్ధన్ , హర్ష , మస్తాల హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**● నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్**



**జగిత్యాల, డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాలపట్టణం జిల్లాగా మారిన తర్వాత జిల్లా హెడ్ క్వార్టర్ వేగవంతంగా అభివృద్ధి చెందుతూ అన్నివైపులా విస్తరించింది. ప్రస్తుతంఉన్నడ్రైనేజీ ద్వారా 5 చెరువులు ముప్పల చెరువు, కండ్లపల్లి చెరువు, మోతె చెరువు,చింతకుంట, లింగం చెరువువంటి చెరువుల్లోకిమురుగునీరు చేరడంతో నీటి వనరులు కలుషితమవుతున్నాయి.జగిత్యాల పట్టణ పారిశుధ్యం దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరమని, మురుగునీటి శుద్ధి ప్లాంట్ అవసరమని కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు.జగిత్యాల పట్టణాన్ని అమృత్-2 ప్లాన్ క్రింద ప్రతిపాదించి, భూగర్భ డ్రైనేజీకిఏర్పాటుచేయవలసిందిగా జగిత్యాల పట్టణంలో స్వచ్ఛ భారత్ అభియాన్ క్రింద S.T.P మంజూరుకొరకు ప్రతిపాదించ వలసిందిగా కోరారు.జగిత్యాలకు నవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు విషయం గురించి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో బీర్ పూర్ మండలం లో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు,బీర్ పూర్ మండలం లో కేజిబివి పాఠశాలకు స్థలం,నిధుల కేటాయింపు ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది.జగిత్యాల రూరల్ మండలానికి కేజిబీవీ పాఠశాల మంజూరు కు ప్రతిపాదనలు పంపాలని కోరారు.జగిత్యాల నియోజకవర్గం లో క్రిషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని జగిత్యాల నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చల్ గల్ వాలంతరి క్షేత్రం లో ఏర్పాటు చేయాలని కోరారు. అల్లి పూర్ ను మండలంగాగతంలోప్రతిపాధించడం జరిగిందిమండలంగాఏర్పాటు చేయాలనినూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని నీ జగిత్యాల మున్సిపల్ లో విలీనం చేయాలని కోరారు.జగిత్యాల అర్బన్ ,రూరల్ మండలంను పునర్విభజన చేయాలని కోరారు.ఇటీవల డిల్లి లోకేంద్రగృహనిర్మాణ ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ని కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిదులు మంజూరు చేయాలని కోరగా రాష్ట్రం నుండి ప్రతి పాధనలు పంపాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,ఎంపి ధర్మపురి అరవింద్ సూచించిన కేంద్ర మంత్రి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారి నివాసం లో కలిసి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు కేంద్రానికి పంపడం గురించి చర్చించారు.

# తెలంగాణ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలి

**● అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట, డిసెంబర్ 22, (పీసీడబ్ల్యూ న్యూస్):** హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో నర్సంపేట నియోజకవర్గం ప్రజలు తెలంగాణ రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ మండల పూజ మహోత్సవాల్లో భాగంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, సూర్య యాగం, వరునయాగం, అయ్యప్ప స్వామి అభిషేకం పడిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా నియోజకవర్గ ప్రజలంతా అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని పంటలు విరివిగా పండి అధిక దిగుబడి రావాలని ప్రజలంతా మానసిక ఆర్థిక అభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. అనంతరం దేవాలయ పునర్నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన దాతలను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవాలయ కమిటీ పడిపూజ అన్నదాన దేవాలయ నిర్మాణ దాతలు అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం: అస్గర్ మహమ్మద్ ఖాన్

**జగిత్యాల, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విఫమైందని జగిత్యాల జిల్లా దివ్యాంగుల సంఘ నాయకుడు అస్గర్ మహమ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు ప్రతినెలా పెన్షన్ 6000 ఇస్తామని చేయూత పథకం కింద నాలుగు వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. పెన్షన్లు పెంచే వరకు వికలాంగులు ప్రభుత్వంపై రాజీలేని పోరాటంచేసిహక్కులను సాధించుకుంటామన్నారు. దివ్యాంగుల డిమాండ్ నెరవేర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, స్థానిక సంస్థలలో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# మానస హైస్కూల్‌లో విద్యార్థుల నుండి విశేష స్పందన





**జగిత్యాల, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూన్యూస్):** శ్రీనివాసరామానుజం జయంతి మరియు జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా 2024 సంవత్సరానికి సంబంధించిన MMTH -2024 (Manasa,s Maths Talent Hunt) పరీక్షను ఆదివారం, మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో విజయవంతంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా అంతటా నలుములల నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి సుమారు 2156 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు.పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు తమ గణిత పరిష్కరణ సామర్థ్యాలను పరీక్షించుకోనున్నారు., అదే సమయంలో మానస విద్యార్థులు ప్రదర్శించిన పలురకాల అద్భుత గణిత వర్కింగ్ మోడళ్లను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ్చర్యచకితులయ్యారు. ఈ మోడళ్లను చూసిన తల్లిదండ్రులు విద్యార్థుల సృజనాత్మకత మరియు పనితీరును ప్రశంసించారు.ఈ సందర్భంగా మానసస్కూల్ పధానోపాధ్యాయురాలు, రజితా రావు మాట్లాడుతూ, “ఇలాంటి గణిత పరీక్షలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి, వారి సృజనాత్మకతను, సమస్యసాధన సామర్థ్యాలను వెలికితీస్తాయనీ అందువలనే ప్రతి సంవత్సరం ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అందుకు జిల్లా వ్యాప్తంగా మంచి స్పందన వస్తోంది అని ఈ పరీక్షలను ప్రతీసారి మరింత విజయవంతంగా నిర్వహించేందుకు మేము కృషి చేస్తూ, విద్యార్థుల ప్రతిభను వెలుగులోకితీసుకువస్తూన్నామని ,ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలను ఈ నెల 24 తేదీన 1:30 గంటలకు ప్రకటించి విజేతలకు 25000 రూపాయల నగదు మరియు 50మంది విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు ,మౌనికరావుఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర మంత్రి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకుములుగు మండలం జీవంతరావు పల్లి గ్రామానికి చెందిన తిరుపతి గారు నిన్న సాయంత్రం అనారోగ్య కారణాల వల్ల ములుగు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ రోజు వారిని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు పరామర్శించి వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారుఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి గంద్రత్ జయాకర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాఅధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి యూత్ నాయకులు రామనాకర్ గూడేపు రాకేష్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

**● చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పైడాకుల అశోక్**

**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**22 డిసెంబర్ 2024 నుండి 25 డిసెంబర్ 2024 వరకు హకీంపేట రాష్ట్ర స్పోర్ట్స్ హాస్టల్ మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా లో జరగబోయే జూనియర్ బాలికల విభాగం రాష్ట్రస్థాయి పోటీలకు ములుగు జిల్లా నుండి పాల్గొంటున్న కబడ్డీ క్రీడాకారులకు టీ షర్ట్ అందజేసిన ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పైడాకుల అశోక్. క్రీడాకారులు అశోకు ను ఉద్దేశించి మాట్లాడుతూతమకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ఎటువంటి సహాయం కావాలన్నా వెంటనే స్పందించి సహాయం చేస్తున్న మంత్రి సీతక్కకు పైడాకుల అశోక్ ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ క్రీడలతో మనిషికి మానసిక ఉల్లాసం మే కాకుండా మంచి ఆరోగ్యం మనిషి లో ఉన్న ప్రతిభ బయటికి వస్తుందని దానితోసమాజంలో గౌరవం పెరుగుతుందని అందుకే క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు భూక్య రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేపాక జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# యేసు బోధనలు మానవాళికి మార్గదర్శకం...

- ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...





**మానకొండూర్, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో క్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, అశాంతికి సుక్రీస్తు పరిష్కర మార్గం చూపించార న్నారు. సమానత్వం, శాంతి స్థాపన కోసం ఏసుక్రీస్తు జీవితాంతం కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏసుక్రీస్తు మానవాళికి ఇచ్చిన అద్భుత సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్ పండుగ పరమార్థమని ఆయన పేర్కొన్నారు. క్రీస్తు దృక్కోణంలో మనిషిని చంపే మతాలు మనకొద్దని, మార్గం చూపే మతాలే కావాలన్నారు. క్రీస్తు బోధనలను విశ్వవ్యాప్తం చేస్తూ మంచికి బాటలు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందుకు ఆయన క్రైస్తవ మత పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ అన్ని మతాల పండుగల మాదిరిగానే క్రిస్మస్ (ముందస్తు) వేడుకలను కూడా ఘనంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం ద్వారా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంచి సంప్రదాయానికి నాంది పలికారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకం చేసేవని అన్నారు. యేసుక్రీస్తు మనుషులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఆమె పేర్కొన్నారు.ఈ వేడుకల్లో పాస్టర్ తియోతి జయరాజ్, రెవ.రెడ్డిమల్ల ప్రసాద్, ప్రిన్స్ వెస్లీ, మామిడి మంజుల అనిల్, కె.రోజిలిన బెన్ హర్ , కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, గోపగాని బస్వాగౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, సులోచన-శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్, నోముల అనిల్, అంతగిరి వినయ్ కుమార్ తోపాటు పలువు రు రెవెన్యూ,పోలీసు అధికారులు పాల్గొన్నారు. సీఎస్ఐ చర్చ్ కమిటీ సభ్యులు కె.బెన్ హర్, లాజరస్, దేవ ఆశీర్వాదం, జి.పరంజ్యోతి, జ్యోతిఆర్నాల్డ్, రోజ్ లిన, లిల్లీ ప్రసాద్, సన్నీ, రేఖాఆశీర్వాదం తదితరులు అతిథులను సన్మానించారు.సెయింట్ ఆల్ సెయిన్స్ చర్చ్ సీఎస్ఐ వారి ఆధ్వర్యంలో సండే స్కూల్ విద్యార్థుల నృత్యాలు, పాటలు, యువతీ యువకులు పాడిన గీతాలు అలరించాయి.

# ఉదయం దినపత్రిక పాత్రికేయ మిత్ర మండలి ఏర్పాటు



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** దశాబ్ద కాలం పాటు తెలుగు పత్రికా రంగంలో వినూత్న ప్రక్రియలకు శ్రీకారం చుట్టిన ఉదయం దినపత్రికలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాత్రికేయులుగా పనిచేసిన వారంతా ఆదివారం కాజీపేట జూబ్లీ మార్కెట్లోని ప్రభుత్వ ఐటిఐ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ద్వితీయ సమావేశంలో పాల్గొని ఉదయం పాత్రికేయ మిత్రమండలిని, పరస్పర ఆర్థిక సహకార పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేసుకు న్నారు. ఈ మండలికి అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్టుల సంఘం జాతీయ నేత దాసరి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అగ్రగామి దినపత్రిక సంపాదకులు కన్నా పరుశురాములు, కోశా ధికారిగా అచ్యుత రఘునాథ్, ఉపాధ్యక్షులుగా కూన మహేందర్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సహాయ కార్యదర్శులుగా పెండెం వేణుమాధవరావు, మోహన్ రెడ్డి, సభ్యులుగా రామ్మూర్తి, శర్మ, మూర్తి లను ఎన్నుకున్నారు. ఉదయం దినపత్రికలో పనిచేసినప్పుడు ఎదురైన అనుభవాలతో కూడిన ఒక స్మరణిక తీయాలని సమావేశం తీర్మానించింది. ఈ స్మరణికకు చైర్మన్ గా రాధాకృష్ణ, సంపాద కులుగా ఆర్. లక్ష్మణ్ సుధాకర్, సభ్యులుగా తక్కల్లపల్లి రవీందర్, సూర్య ప్రకాష్, రాజమౌళిలను నియమించారు.ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఉదయం దినపత్రికకు విలేఖరులుగా పనిచేసిన 35 మంది పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన జగిత్యాల జట్టు



**జగిత్యాల, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాలలోని వివేకానంద స్టేడియంలో ఈ నెల20నజరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీల్లోజగిత్యాలబాస్కెట్బాల్ అసోసియేషన్ క్రీడాకారులు ప్రతిభకనబరిచారు. ఈనెల 27వ తేదీ నుంచి 30 వరకుసరూర్ నగర్ లో జరిగే రాషసాయి సీఎం కప్ రాష్ట్రస్థాయిబాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా బాస్కెట్బాల్అసోసియేషన్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి కోచ్ విశ్వప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ కృష్ణ ప్రసాద్ అజయ్ వేణుపాల్గొన్నారు.

# కాసిపేట ప్రెస్‌క్లబ్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన శెట్టి శ్రీధర్

- అతని మంచితనమే ఏకగ్రీవ ఎన్నికకు పునాదిరాయి



**కాసిపేట మండల ప్రతినిధి, డిసెంబర్ 22(పిసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లాలో ప్రెస్ క్లబ్ తో మంచి పేరు సంపాదించుకున్న మండలం కాసిపేట. జర్నలిస్టులో కల్మషం లేదు, ఏ పని సాధించుకోవాలన్నా వారికి వారే సాటి. మండలంలో శెట్టి శ్రీధర్ అంటే తెలియని వ్యక్తి ఉండరు . గతంలో కూడా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అతని మంచితనమే మరోసారి అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక అయ్యారు అంటే అతని మాట తీరుతో అందరినీ ఆకట్టుకునే స్వభావం కల వ్యక్తి. అతనికి విద్యార్థులు అంటే ఎనలేని ప్రేమ, అధికారులతో కల్విడిగా ఉంటూ మండలంలో ఎవరికి కూడా సమస్య వచ్చిన మిగతా జర్నలిస్టుల తో కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాడు. ప్రెస్ క్లబ్ ఎన్నికలలో అధ్యక్షుడు శెట్టి శ్రీధర్ తో పాటు ఆదివారం కాసిపేట ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసి క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా శెట్టి శ్రీధర్( నమస్తే తెలంగాణ), గౌరవ అధ్యక్షులు టంగుటూరి రవిరాజు( మన తెలంగాణ), ప్రధాన కార్యదర్శి గా కంఠం తిరుపతి( ఆంధ్రజ్యోతి). ముఖ్య సలహాదారులుగా సయ్యద్ నజీర్ హుస్సేన్ (సిటీ కేబుల్,ప్రజా జ్యోతి). కోశాధికారి గా లడ్డూరిరమేష్ కుమార్( నవతెలంగాణ). కార్యవర్గ సభ్యులుగా గంధం దినేష్ (ఈనాడు ), కూకట్లరాజేష్ (సాక్షి ), ఎరుకల లింగస్వామి (ఆంధ్రప్రభ),వేల్పులఅనిల్ కుమార్ సూర్య దిశా మోతీ రామ్ ఉదయం సురేష్ సాక్షర అలుగం నరేష్ జనం సాక్షి తిరునహరి మనోహర స్వామి పి సి డబ్ల్యూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్అధ్యక్షుడిగా ఎంపికైన శెట్టి శ్రీధర్ ప్రసంగిస్తూ జర్నలిస్టుల సమస్యకు పరిష్కారం దిశగా కృషి చేస్తానని జర్నలిస్టులకు రావాల్సిన హక్కుల కోసం పోరాడుతానని అన్నారు.

# జర్నలిస్ట్ మహమ్మద్ రఫీని సత్కరించిన హ్యూమన్ రైట్స్ అండ్ ఉమెన్స్ సేఫ్టీ ఫోరమ్ ...




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ అండ్ ఉమెన్ సేఫ్టీ ఫోరం ఆధ్వర్యంలో....హ్యూమన్ రైట్స్ అండ్ ఉమెన్ సేఫ్టీ ఫోరం జాతీయ ఉపాధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ ఇటీవల TUWJ IJU కరీంనగర్ జిల్లా శాఖ యూనియన్ ఎలక్షన్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గెలుపొందిన సందర్భంగా మానవ హక్కులు, మహిళా భద్రతా ఫోరం, కరీంనగర్ జిల్లా మానవ హక్కులు, మహిళా భద్రతా ఫోరం ప్రతినిధులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ ఎన్నారై ఫోరం చైర్మన్ మహ్మద్ జబ్బార్, షేక్ చాంద్ పాషా, మహ్మద్ సాజీ ఉద్దీన్, షేక్ జాబీర్ ఖాజా రజియుద్దీన్ అహ్మద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన INTUC ఆశా వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికొత్సవం జరిగింది. INTUC అనుబంధ సంఘం ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మైముదా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి ని ఆశా వర్కర్లు శాలువాతో సన్మానించారు. అనతరం మొదటి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైందని అన్నారు . గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలందించేందుకు ఆశాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు మీకు ఏ సమస్యలు ఉన్నా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లను అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో INTUC జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆశావర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూర వెంకట్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య...



**కురవి,డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి కురవి మండలంలోని సీరోలు మండల పరిధిలో సక్రాం నాయక్ తండ తేజవతు శ్రీను( తండ్రి)వశ్య (38)సం. తన కుటుంబ, వ్యవసాయం కొరకు అప్పు చేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఉండటం వలన శనివారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆదివారం రాత్రి సుమారు రెండు గంటల సమయంలో మరణించినట్లు మృతుని అన్నయ్య తేజావత్ శక్రు సీరోల్ ఎస్ఐ నగేష్ తెలియపరచడం జరిగింది.అనంతరం సిరోల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

# మానవత్వం చాటుకున్న చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్





**చిట్యాల, డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కోసూరు పల్లి గ్రామ శివారులో ఒక వ్యక్తికి యాక్సిడెంట్ అయిదని సమాచారం అందుకున్న చిట్యాల ఎస్సై జి.శ్రవణ్ కుమార్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడైన తల్లా మార్కండేయను హుటాహుటిన చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎంజీఎంకి పంపడమైనది, మార్కండేయ ఒక వివాహ నిమిత్తం రామచంద్రపురం గ్రామానికి వచ్చి చిట్యాలకు వస్తున్న క్రమంలో యాక్సిడెంట్ అయినది. క్షతగాత్రుడు గొర్లవేడు గ్రామానికి చెంది RMPగా సేవలు అందిస్తున్నారని తెలిసింది. ఘటన స్థలంలో ఎస్ఐ గారితో కానిస్టేబుల్ లాల్సింగ్ ఉన్నారు.

# ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**పరకాల, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రో.,ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశను ప్రకారం తేదీ. 24.12.2024 ( మంగళవారం) రోజున ఉదయం 11:00 గంటలకు ప్రో., ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వేలం వేయబడునని, కావున ఆసక్తి కలిగినవారు ప్రో., ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50% డిపాజిట్ గా చెల్లించి వేలం లో పాల్గొనవచ్చునని పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మల్లంపల్లి ప్రతినిధి, 22 డిసెంబర్ (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ములుగు మండలం మల్లంపల్లి శ్రీనగర్ క్రాస్ వద్ద ఉన్న భవాని విద్యానికేతన్ హై స్కూల్ లో 2008 2009 సంవత్సరం గల10వ తరగతి బ్యాచ్ గల స్నేహితులు 15 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయులను కలుసుకోవడం ప్రిన్సిపల్ శ్రీనివాసరావు కి ఘన స్వాగతం పలికి చిన్ననాటి విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువుకున్న రోజుల్లో జరిగిన సందర్భంగా మరోసారి జ్ఞాపకం తెచ్చుకుని సరదాగా గడిపారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఫ్యామిలీతో సమ్మేళనానికి హాజరై సరదాగా గడిపారు ఈ కార్యక్రమంలో టీచర్స్ సుజాత ,సురేందర్ , శాంత కుమార్ జగదీశ్వర్ ,శేఖర్ మరియు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# పుష్ప సినిమాలో మృతి చెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించక పోవడం దుర్మార్గం!

**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సినిమా చూడటానికి వెళ్ళిన కుటుంబంలో మహిళా చనిపోతే ఇప్పటి వరకు హీరో కాని, నిర్మాత కాని, వారి కుటుంబాన్ని ఇంతవరకు పరామర్శించక పోవడం దుర్మార్గం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ తొక్కి సలాటలో మృతి చెందిన బాధిత కుటుంబాన్నికనీసం హాస్పిటల్ ఉన్న ఆ బాలున్ని దగ్గరరికి కూడా వెళ్లకపోవడం దురదృష్టకరమని, బాధితులను వెళ్లి కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదని వారు వాపోయారు. మానవత్మం లేని ఇలాంటి వాళ్ళను అరెస్ట్ చేస్తే నీచంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారన్నారు. ఒక్క పూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖలంత క్యు కడుతున్నారని, అల్లు అర్జున్ వ్యవహార శైలి చూస్తే సిగ్గేస్తుందని,ప్రాణాలు పోయినా పశ్చాత్తాపం లేకుండా మాట్లాడుతున్నాడని,నీ స్థాయి తగ్గించాల్సిన అవసరం మాకు లేదు...మనిషి ప్రాణం పోయినా లెక్కలేదా...? ఊర్లో పెళ్లికి కుక్కల హడావుడి అన్నట్టు ప్రతిపక్షాలు మాట్లాడుతు న్నారన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పథకాలు



క్షేత్రస్థాయిలో వెళ్లలేదన్నారు. కేవలం డబ్బు సంపాదించుకోవడానికి ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసుకోవడానికి పది సంవత్సరాల కాలం సరిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి పేదవాడికి అందుతుందన్నారు.మీ అబద్ధాలు ప్రజలు నమ్మరు.. మీరు చరిత్ర హీనులిగా మిగిలిపోతారన్నారు.%ఎ%మాజీ మంత్రి మాజీ పీసీసీ అధ్యక్షులు మాట్లాడిన వెకిలి మాటలు మాకు ఎంతో బాధ కలిగిందని, పొన్నాల లక్ష్మయ్య మీద మాకు అపారమైన గౌరవం ఉంది కానీ ఆయన కాపాడుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ఉన్నప్పుడు బిఆర్ ఎస్ పార్టీ గురించి విమర్శించిన పెద్దమనిషి ఈ రోజు అదే పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ ని విమర్శిస్తారా ? అని ప్రశ్నించారు.గతంలో పలు మార్లు మంత్రిగా నియమించింది మొన్నటి వరకు పీసీసీ అధ్యక్షుడు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా ? అన్నారు. అదేవిధంగా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. దయ్యాలు వెదలు వల్లించినట్టు ఉన్నాయి ఈ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులను చుస్తేనే అర్థమవుతుందని, మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని మీరు బంగారు తెలంగాణా చేస్తానని అప్పుల కుప్పగా మార్చారన్నారు.కాంగ్రెస్ వాళ్ళు రైతు రుణమాఫీ చేయరు వీళ్ళ వల్ల కాదు అన్నావు,ఈ రోజు రైతు రుణమాఫీ చేయించి చూపించామన్నారు.మీరు పది సంవత్సరాల్లో చేయ లేనిది మేము ఒక సంవత్సరంలోనే చేసి చూపించామని, ప్రభుత్వం వచ్చి ఏడాది మాత్రమే గడిచింది ఇంకా నా లుగు సంవత్సరాలు ఉన్నాయి. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం అసలు సినిమా అప్పుడు చూపిస్తామన్నారు. రేవంత్ రెడ్డి మా రియల్ హీరో.. రాబోయే రోజుల్లో అసలు సినిమా చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, మిర్జా అజీజ్ఉల్లా బేగ్, కూర వెంకట్, బొమ్మతి విక్రం, డాక్టర్ పులి అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్, సురేందర్, మొహమ్మద్ సమాద్, బాబా భాయి, నల్ల సత్యనారాయణ, ఇనుగుల రాంప్రసాద్, యూసఫ్, గౌస్, గాండ్ల స్రవంతి, కోడిపాక గణేష్, బి.శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామంలో వరకట్న మరణం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** మనకొండూరు నియోజక వర్గ పరిధి బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీకాంత్(32)కు 2020లో సుందరగిరి గ్రామానికి చెందిన అశ్వినితో(27) వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు. పెళ్లి సమయంలో అత్తమామలు ఘనంగా ఇచ్చి పెళ్లి జరిపించారు. కానీ అప్పటినుండి శ్రీకాంత్ ఎటువంటి పని చేయకుండా జులై గా తిరుగుతూ రోజువారి ఖర్చులకు అశ్విని ఇంటి నుంచి డబ్బులు తెమ్మని వేధించేవాడు. అట్టి వేధింపులు భరించలేక ఈరోజు ఉదయం దేవక్కపల్లిలోని తన ఇంట్లో అశ్విని షెడ్డు కు ఉరివేసుకొని చనిపోయినది. మృతురాలి బంధువులు మృతిపై అనుమానాలు వ్యక్తం చేయగా వారి దరఖాస్తులు స్వీకరించిన బెజ్జంకి పోలీసులు వరకట్న మరణం గా కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతురాలిని కరీంనగర్ సివిల్ హాస్పిటల్ కు తరలించడం అయినది. మృతురాలి తండ్రి చంద్రయ్య యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు

# తిమ్మాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**• ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాదన వీర శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్య శిబిరాలతో అనారోగ్య సమస్యలు ముందే తెలుసుకొని చికిత్స చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రజల కోసం మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు ఈ శిబిరంలో 261 మందికి ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ అనీష్, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వేణుగోపాల్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ,ఈసిజి , 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదన వీరశేఖర్, తక్కిటి రవీందర్ రెడ్డి, మాతంగి శంకర్, కిరణ్, మాదన వీరయ్య, నగునూరి శ్రీనివాస్, గంకిడి లక్ష్మారెడ్డి, మాదన సంతోష్, అడిచెర్ల తిరుపతి, అడిచెర్ల మహేందర్, వడ్లకొండ సాయికిరణ్, మాదన శ్రీనివాస్, పోలు రాము,పోలు రమేష్, గంకిడి బాపురెడ్డి, ఓరుగంటి శారద, నగునూరి మంజుల, బిస్మిల్లా,జక్కోజు రమేష్, జక్కోజి సురేష్, శ్రీరామోజు శ్రీనివాస్, దుండే వీర శేఖర్, ధుండే సతీష్, చిలుకూరి అనిల్, పైడిపల్లి రమేష్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, మనోజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# గన్నేరువరంలో పశువుల సంత ఏర్పాటు చేయాలి..

**• యువజన నాయకుడు నూకల చింటూ యాదవ్**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండల కేంద్రంలో నూతనంగా పశువులు సంత ఏర్పాటు చేసి ప్రతి గురువారం అంగడి నిర్వహించాలని యువజన నాయకుడు నూకల చింటూ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చుట్టుపక్కల గ్రామాలకు దూర భారం తగ్గుతుందని అన్నారు. మేకల కోసం గంగాధర, చొప్పదండి, వీణవంక, హుస్నాబాద్ కు ప్రజలు నిత్యం వెళ్తుంటారు. గన్నేరువరం మండల కేంద్రంలో మేకల అంగడి ఏర్పాటు చేస్తే గ్రామపంచాయతీకి ఆదాయం వస్తుందని. ఎంతో మందికి ఉపాధి ఉంటుందని.గొర్ల కాపర్లకు ప్రజలకు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నూకల చింటూ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు స్పందించి పశువుల సంతను త్వరగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నెహ్రూ యువ కేంద్ర బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఆధ్వర్యంలో ముగించిన ఆటల పోటీలు

**• బహుమతులు ప్రధానం చేసిన బీజేపీ సీనియర్ నాయకులు చంద్రరెడ్డి**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం – నెహ్రూ యువ కేంద్ర (ఎన్.వై.కె.ఎస్) మరియు యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గన్నేరువరం మండలకేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కబడ్డీ,వాలీబాల్,బ్యాట్మెంటన్, రన్నింగ్ ,షాట్ పుట్,క్రీడల్లో సుమారు 150 మంది యువకులు పాల్గొన్నారు.వాలీబాల్,కబడ్డీ,సుమారు 12 టీములు పాల్గొన్నాయి. ఇందులో కబడ్డీ. గన్నేరువరం టీం గెలుపొందారు. వాలీబాల్ రేపాక టీం విజేతలుగా నిలిచారు. గెలిచిన టీమ్లకు ఖాసీంపేట



మాజీ ఎంపీటీసీ ఏలేటి చంద్రారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మెడల్స్, ప్రశంసా పత్రాలు, ఇవ్వడం జరిగింది. ఏలేటి చంద్రా రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడా ప్రాంగణంలో తమ సమయాన్ని ఎక్కువగా వెచ్చించి వారి జీవితానికి బాటలు వేసుకోవాలని క్రీడలు మానసిక ఉల్లాసాని కలగజేస్తాయని ఒత్తిడి



నుంచి దూరం చేస్తాయని మంచి వ్యాయామంగా కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు నరహరి, ప్రశాంత్, యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్ రెడ్డి, రేపాక బాబు సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కమిషనరేట్‌లో భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: కొత్తపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆదివారం నాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారానన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్ మరియు జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు. హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి , ఇన్స్పెక్టర్ శ్రీలత , ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.









